# అనన్యాశ్చింతయంతోమాం

-న్యాయపతి బాలకృష్ణారావు

శ్రీమన్నారాయణ నామ సంకీర్తనం చేస్తూ వైకుంఠం లోనికి ప్రవేశించాడు త్రిలోక సంచారి, దేవర్షి నారద మునీంద్రుడు. సురమౌనిని చూడగానే చిరునవ్వుతో ఆహ్వానించాడు, శంఖ చక్ర గదా పద్మధారి శ్రీమహావిష్ణువు.

"ఊరకరారు మహాత్ములు. విశేషాలేమిటి నారదా?" అని ప్రశ్నించాడు విష్ణువు. నారదుని ముఖంలో నవ్వులు నాట్యమాడాయి. భూతభవిష్యత్ వర్త మానాల్ని ఎరిగిన సర్వాంతర్యామి తననిలా ప్రశ్నించడం విచిత్రంగా తోచిందా యనకు.

"నారాయణ! నారాయణ! ఏముంటాయి దేవా? భూలోకంలో ఇప్పుడు కలియుగం ప్రథమపాదం నడుస్తున్నాది. అంతా అనాచారమే. అరాచకమే. శాంతి, సత్య, అహింస లకు, ధర్మానికి ప్రజలు దూరమైపోతున్నారు ప్రభూ! అసూయ, స్వార్థం, పగ, ప్రతీకారం దుష్ట ప్రభావాలకు లోనై ప్రజలు ఎప్పుడూ ఏదో ఒక చింతలో, ఏదో ఒక విచారంలో మునిగిపోతున్నారు" నారదుడిలా అంటూనే నారాయణుని ముఖంలోకి చూశాడు.

"అయితే నీవు అడగబోయే విశేషమేదో ఉండాలే!" అని విష్ణువు అనగానే నారదుడిలా అన్నాడు.

"అదే! ఈ భూలోకవాసులు ప్రత్యేకించి భారత దేశ వాసులు ఏ విచారమూ, ఏ చింతాలేకుండా ఉండే మార్గమేదైనా ఉందా అని ఆలోచిస్తున్నాను. భారతదేశ వాసులు మాయామోహప్రలోభాలకు లోబడి ధనవంతుడైనా, పేదవాడైనా, అందరూ స్వార్థంతో నిరంతరం ఏదో చింతల్లో కొట్టుమిట్టా డుతున్నారు. ఎంత ఉన్నా ఆశ ఇంకా చావడం లేదు. తను, తనవారు, తన కుటుంబసభ్యులు అన్న స్వార్థ చింతనతో గడుపుతూ ధర్మానికి దూర మవుతున్నారు. అలా చింతలేనివారు ఏ ఒక్కరూ కూడా నాకు కనబడడం లేదు" అని నారదుడు చెప్పిన దానికి విష్ణువు వెంటనే జవాబు చెప్పలేదు.

ఏదో ఆలోచిస్తున్నట్టు ఆయన కన్నులు మూసుకుని తలపంకించాడు.

విష్ణువు ముఖంలోకి పరికించి చూశాడు నార దుడు జవాబుకోసం.

శ్రీ మహావిష్ణువు అలా ఒక్క లిప్తకాలం కనులు మూసుకోగానే ఆయనకు ఏదో దృగ్గోచరమైంది. నారదునితో ఇలా అన్నాడు.

"నీ అభిప్రాయం కొంతవరకూ తప్పు నారదా! చాలామంది భారతప్రజలు నిరంతర స్వార్థచింత నతో, మనోవేదనలతో సతమతమవుతున్నారు. నిజమే. కానీ నిష్కాములైన కొందరు ఏ చింత లనూ దరికి రానీయకుండా నిశ్చింతగా జీవిస్తూ తమ తమ విధ్యుక్తధర్మాలను చక్కగా నిర్వహిస్తు న్నారు. ఉదాహరణకు భారతదేశంలో పవిత్ర గోదా వరీ నదీ తీరాన వెలసిన రాజమహేంద్రవరం అనే క్షేత్రంలో నిశ్చింతల వారనే ఒక కుటుంబం ఉంది. వారు సార్థకనామధేయులు. వాళ్లకు ఏ చీకూ, చింత లేవు. మిన్ను విరిగి మీదపడినా చలించరు, తొణకరూ, బెణకరూ. కావలిస్తే నీవు వెళ్లి పరీక్ష చేయవచ్చును"

నారదుడు నవ్వి "నా పరీక్షకే తట్టుకోగలరా! ఎవరు వారు? వారినెలాగైనా చింతలకు గురిచే స్తాను. వివరాలు చెప్పండి" అని అడిగాడు.


"కుటుంబ యజమాని నిగమశర్మ, ఆయన భార్య వేదవతి. వారి పెద్ద కొడుకు అనిలశర్మ, అతని భార్య గాయత్రి. రెండవ కొడుకు కృష్ణశర్మ. ఈ ఐదుగురూ కాక వాళ్లింట్లో ఎన్నో సంవత్సరాల నుంచీ పనిచేస్తున్న పరిచారిక, ఆమె పేరు సుమతి. మొత్తం ఆరుగురు సభ్యులు ఉన్న కుటుంబం వాళ్లది" అని సెలవిచ్చాడు విష్ణువు.

"సరే అయితే ఇప్పుడే వెళ్లి వాళ్లని పరీక్షించి వాళ్లను ఎలాగైనా చింతలకు గురిచేస్తాను. వస్తాను. నారాయణ! నారాయణ!" అంటూ నిష్క్రమించాడు నారదుడు.

* * *

భారతదేశంలో ఆంధ్ర ప్రాంతమైన రాజమ హేంద్రవరం పట్టణం చాలా ప్రముఖమైనది. పవిత్ర గోదావరీ నదీ తీరాన ఉన్న ఈ రాజమహేంద్రవరం లోనే తెలుగు సాహిత్య సంపద. మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్ధిల్లి తన ప్రత్యేకతను సార్థకం చేసుకుంది. మొట్టమొదటి తెలుగు కావ్యం శ్రీ ఆంధ్ర మహాభారతం, ఆదికవి నన్నయ్య భట్టార కుని గంటం ద్వారా ఆవిర్భవించింది ఇక్కడే.

ఈ నగరంలో యజ్ఞయాగాదులు, పూజాది కాలు నిర్వహించే అనేక బ్రాహ్మణ కుటుంబాలు



ఉన్నాయి. వీరందరూ నిత్యాగ్నిహోత్రులు. వీరిలో నిగమశర్మ గారి కుటుంబమే అతి చిత్రమైనది.

కష్టసుఖాలలో ఏ అనుభూతులూ పొందకుండా కేవలం నిష్కామకర్మతో తమ తమ విధులను నిర్వర్తించే ఒక్కొక్క యోగిలాంటి వ్యక్తి ఆ కుటుంబంలోని సభ్యులు. దేనికీ చింతించరు, చలించరు. భావావేశాలకు అతీతంగా వ్యవహరిస్తూంటారు. అందుకే వీరిని 'నిశ్చింతల వారు' అని పిలుస్తారు ఆ ప్రాంతపుప్రజలు. వీరిని పరీక్షించడానికే విష్ణువు చెప్పగా వచ్చేడు నారదుడు.


★ ★ ★

ఉదయమైంది. రోజూలాగే ఆరోజు కూడా నిగమశర్మ తన పెద్ద కుమారుడు అనిలశర్మను పిలిచి పక్కనున్న అడవికి వెళ్లి అగ్నిహోత్రానికి కావాల్సిన సమిధలను తెమ్మని ఆదేశించాడు. తండ్రి ఆదేశానుసారం అడవికి వెళ్లిన అనిలశర్మ అక్కడ సమిధలు సేకరిస్తుండగా దురదృష్టవశాత్తూ ఒక పాముకాటుకు గురై అక్కడికక్కడే మరణించాడు. పాపం ఈ విషాదవార్త నిగమశర్మ కుటుంబానికి తెలియజేద్దామని అడవికి వచ్చిన ఒక వృద్ధ బ్రాహ్మణుడు ముందుగా వడివడిగా నిగమశర్మ ఇంటికి పరుగులేస్తూ వచ్చాడు.

ఇంటి ద్వారం దగ్గర నిలబడి ఉన్న నిగమశర్మను చూడగానే ఆ వృద్ధ బ్రాహ్మణుని కళ్లు చెమర్చాయి. కన్నీరు పెట్టాడు.

"ఎవరండీ మీరు? అలా దుఃఖిస్తూ కన్నీరు కారుస్తున్నారేం" అని ప్రశ్నించాడు నిగమశర్మ.

"ఏం చెప్పను శర్మగారూ! ఈ విషాదవార్తను మీరు ఎలా తట్టుకోగలరో ఏమిటో! నాకు భయంగా ఉంది. పావం చెట్టంత మీ పెద్దకుమారుడు అడవిలో సమిధలు సేకరిస్తూ అకస్మాత్తుగా పాముకాటుకు గురై అక్కడే ప్రాణాలు వదిలాడు. మీకు అన్నివిధాలా సహాయకారిగా ఉన్నవాడు అందులోనూ మిమ్మల్ని పున్నామ నరకం నుండి తప్పించినవాడు. అతని చేతుల మీదుగా మీరు దాటిపోవాల్సింది. మీరే అతని తలకు కొరివి పెట్టాల్సిన రాత మీ నుదుటున రాశాడు ఆ విధాత" అంటూ ఆ వృద్ధ బ్రాహ్మణుడు అంటుండగానే



నలుగురైదుగురు బ్రాహ్మణ యువకులు అనిలశర్మ మృతదేహాన్ని తీసుకు వచ్చి నిగమశర్మ ఇంటి ముందరే పడుకోబెట్టి వెళ్లిపోయారు. వృద్ధ బ్రాహ్మణుడు దుఃఖంతో నిగమశర్మ వైపు చూస్తున్నాడు.

నిగమశర్మ ఒకసారి పెద్ద కుమారుని మృతదేహం వైపు చూసి వృద్ధ బ్రాహ్మణునితో ఇలా అన్నాడు.

ఋణానుబంధ రూపేణా పశుపత్ని సుతాలయా
ఋణక్షయం క్షయం వ్యాంతి, కాతత్ర పరివేదనా?

(ఓయీ పిచ్చి బ్రాహ్మడా! భార్యబిడ్డలూ, గొడ్డూ గోదా, ఇల్లూ వాకిలీ మొదలైనవన్నీ పూర్వపు ఋణానుబంధం వల్లనే వస్తాయి. ఋణం తీరిపోగానే వెళ్లిపోతాయి. ఇప్పుడు నా పెద్ద కొడుకని చెప్పబడే వీడు పూర్వజన్మలో నాకు ఋణపడి ఉంటాడు. ఈ జన్మలో తన ఋణం తీర్చుకుని వెళ్లిపోయాడు. దాని గురించి విచారించడం తగదు) ఈ శ్లోకం వినగానే వృద్ధ బ్రాహ్మణునికి ఆశ్చర్యం వేసింది. చెట్టంత కొడుకు చెయ్యి జారిపోతే కనీసం అయ్యో అనైనా అనకుండా ఋణం, గిణం అంటూ వేదాంతం పలుకుతాడేమిటి అనుకుని పోనీ తల్లి దగ్గరకు వెళ్తాను. కన్నతల్లి కదా పాపం ఎంత క్షోభ పడుతుందో అనుకుని నిగమశర్మ భార్య వేదవతి దగ్గరకు వెళ్లి ఇలా అన్నాడు.

"అమ్మా! ఈ దుఃఖవార్త మీరెలా భరిస్తున్నారు? నవ మాసాలూ మోసి కని పెంచిన పెద్దకొడుకే! ఇలా అడవిలో పాముకాటున పడి అర్ధాంతరంగా కన్ను మూశాడు. ఏ శోకాన్నైనా భరించగలం గానీ గర్భశోకం భరించరానిది కదమ్మా. మిమ్మల్ని చూస్తుంటే నా కడుపు తరుక్కుపోతున్నాది'' అంటూ కళ్ల నీళ్ళు పెట్టుకున్నాడు. అంతా విని వేదవతి ఇలా అన్నది.

మృణ్మయానిచ భాండాని బహురూపేణ పాకయేత్
ఏకభాండం విసర్జంతి, కాతత్ర పరివేదనా?

(కుమ్మరి వాడున్నాడు మన్ను తీసుకువచ్చి ఒకేరకం మట్టితో వివిధ రూపాలతో కుండలు తయారుచేస్తాడు. అందులో ఒక కుండ విరిగిపోయింది. దాన్ని వాడు అవతలికి పారేస్తాడు. నా పెద్దకొడుకనే ఈ అనిలశర్మ విరిగిపోయిన ఈ కుండలాంటివాడు. ఇంత చిన్న విషయానికి విచారించడం దేనికి?)

వృద్ధ బ్రాహ్మణుడి నోటమాటరాలేదు. తల్లి హృదయం కదా కాస్తంతన్నా విచారం వెలిబుచ్చదా అనుకున్నాడు. కానీ ఆమె ఏమాత్రమూ తొణకలేదు.

సరే తమ్ముడు ఏమంటాడో విందాం అని రెండో కొడుకు కృష్ణశర్మ దగ్గరకు వెళ్లాడు.

'నాయినా! మీరిద్దరూ రామలక్ష్మణులలాగా ఉండేవారు. నీ చిన్నప్పుడు నీ అన్న నిన్ను లాలించి ముద్దుచేసి ఎత్తుకుని తిప్పేవాడు. నీవు కూడా అన్నంటే ఎంతో భక్తి గౌరవాలతో క్షణం కూడా అతన్ని వదలలేదు. అలాంటి నీ అన్న ఇప్పుడు నీకు శాశ్వతంగా దూరం అయ్యాడంటే ఈ బాధ నీవు ఎలా భరించ గలవా అని నాకు విచారంగా ఉంది'' అని ఇంకా ఏమో అంటుండగా కృష్ణశర్మ ఇలా జవాబిచ్చాడు.

ఏకవృక్షస్సమారూఢో నానా పక్షివః సంగమం
ప్రభాతే దశ దిశ వ్యాంతి కాతత్ర పరివేదనా?

(ఒక పెద్దచెట్టు ఉంది. చీకటి పడగానే అనేక పక్షులు ఆ చెట్టును చేరుకుని రాత్రంతా ఆ చెట్టు మీద ఉంటాయి. మర్నాడు తెల్లవారగానే మళ్ళీ అవి తలో దిక్కుకూ ఎగిరిపోతాయి. మా తండ్రి అనే చెట్టుని అన్నదమ్ములం అనే పక్షులం ఆశ్రయించాము. ఈ ఉదయం అందులో నా అన్న అనబడే ఈ పక్షి ఎగిరిపోయింది. ఇంత స్వల్ప విషయానికి విచారించడం ఎందుకు?)

వృద్ధ బ్రాహ్మణునికి మతిపోయినట్టయింది. వీళ్ల నిర్లిప్తత ఆ సమాధానాలు అతన్ని ఆశ్చర్యపరిచాయి. అయినా ఓపికతో నిలదొక్కుకుని 'వీళ్లందరూ ఒక ఎత్తు. అదిగో అక్కడ నిలుచున్న మృతుని భార్య ఒక్కతీ ఒక ఎత్తు. భర్త చనిపోతే భార్యకు పట్టరాని దుఃఖం వస్తుంది. ఆమె లోలోపల దుఃఖిస్తూ ఉంటుంది. ఇప్పుడు నేను వెళ్ళి ఆమెను ఓదార్పు మాటలతో ఊరడిస్తే ఆమెలో దుఃఖం కట్టలు తెంచుకు బయటకు రావచ్చును' అనుకుని అనిలశర్మ భార్య గాయత్రిని సమీపించి మెల్లగా ఓదార్పు మాటలతో ఇలా అన్నాడు.

"అమ్మాయీ! కర్ణ కఠోరమైన ఈ పిడుగులాంటి వార్త చెప్పవలసి వచ్చినందుకు ఎంతో విచారిస్తున్నాను. నాకే ఇంత దుఃఖంగా ఉంటే జీవిత భాగస్వామిని కోల్పోయిన నీకు ఇంకెంత దుఃఖం ఉంటుందో నాకు తెలుసు తల్లీ. జీవితాంతం నీతో కలిసిమెలిసి, నీకూ తోడూ నీడగా ఉండాల్సిన నీ భర్త ఇలా అకాలమృత్యువాత పడ్డాడు. నీ మాంగల్యం పసుపు కుంకుమలు నీకు దూరమయ్యాయి. భారతసతికి పతి కంటే వేరే దైవం లేదుకదా! ఈ దుఃఖం ఇంకెవ్వరైనా భరించగలరేమో గానీ భార్యగా నీవీ దుఃఖం భరించలేకపోతున్నావు కదమ్మా! ఏం చెయ్యగలం. అంతా విధిరాత. ఏడవకమ్మా! ఏడవకు'' అంటూ ఎలాగైనా ఏడుస్తుందేమోనన్న ఆశతో ఆమె ముఖంలోకి చూశాడు. ఈ మాటలన్నీ విన్న ఆ ఇల్లాలు గాయత్రి ఏడవలేదు సరికదా వృద్ధ బ్రాహ్మణునితో ఇలా అంది.

ఇదం కాష్టం మిదం కాష్టం నదీనాంచ సంగమం

## ఇదేం మెంటాలిటీ?

2010 నాటికి ఢిల్లీ వరల్డ్‌క్లాస్ సిటీ అవుతుందని అంతా అంటున్నారు కానీ ఇక్కడి వాళ్ళ మైండ్‌సెట్ మాత్రం లో క్లాస్‌లో ఉందని ఇటీవల ఓ సర్వేలో వెల్లడయింది. లోకల్ హాస్పిటల్లో జరుగుతున్న కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ల విషయంలోకి వస్తే కిడ్నీ దాతలు 90శాతం మంది మహిళలు కావడం గమనార్హం. భర్తల కిడ్నీలు పాడయితే భార్యలు వెంటనే ముందుకొస్తున్నారు కానీ భార్యల విషయంలో భర్తలలా స్పందించడం లేదుట. ఫోర్టిస్ హాస్పిటల్లో డాక్టర్ విజయఖేర్ చేసిన 1500 ట్రాన్స్‌ప్లాంట్స్‌లో 80శాతం మందికి కిడ్నీలు భార్యల నుంచి పుచ్చుకున్న భర్తలుంటే అదే భార్యల విషయంలో 10శాతం కూడా లేదుట. ఎవరో దగ్గరి బంధువులు ముందుకొచ్చి ఇస్తేనే ఆ మహిళలకి ట్రాన్స్‌ప్లాంట్స్ జరిగాయిట. మగవాళ్ళు సంపాదనాపరులు కనుక వాళ్ల ప్రాణాలకే ఎక్కువ విలువ ఉన్నట్టుగా అంతా భావించడం విచారకరం అంటున్నారు డాక్టర్ ఖేర్.

## అంతా మాటతప్పిన ఘనులే!

ఐక్యరాజ్యసమితి ఎయిడ్ అండ్ డెవలమెంట్ శాఖ నివేదికల ప్రకారం ప్రపంచంలోని అగ్రరాజ్యాలన్నీ మాట తప్పినవేనట. ఆసియాలో సునామీ వచ్చినప్పుడు ఉదారంగా విరాళిస్తామని ప్రకటించిన వాళ్ళెవరూ తమ మాట నిలబెట్టుకోలేదుట. 6.7 బిలియన్ డాలర్లు ఇస్తామని చెప్పి ఇంతవరకూ 3.4 బిలియన్లకి మించి ఖర్చుపెట్టలేని పరిస్థితి కలిగిందట. 301 మిలియన్స్ ఇస్తానని చైనా, 79 మిలియన్స్ ఇస్తానని ఫ్రాన్స్, 60 మిలియన్స్ ఇస్తానని స్పెయిన్ చెప్పినా, ఒక్కొక్కరూ ఒక్కో మిలియన్‌కి మించి ఇవ్వకపోవడం గమనార్హం. చివరికి అతి సంపన్న దేశమైన అమెరికా కూడా 400 మిలియన్స్ ఇస్తానని చెప్పి 70 మిలియన్స్ విదిల్చిందిట. బిబిసి వార్తల్లో ఏకిపారేసినా వీరెవరూ స్పందించకపోవడం ఎంత సిగ్గుచేటు?

## ఏక్సిడెంట్లకి కారణాలు

డ్రైవ్ చేసేటప్పుడు నిద్రజోగుడువల్ల ప్రపంచంలో ఐదులక్షల కారు ప్రమాదాలు జరుగుతున్నాయిట. డ్రైవ్ చేస్తూ సెల్‌ఫోన్లలో మాట్లాడే ప్రబుద్ధులవల్ల ఆరుశాతం ఏక్సిడెంట్లు ఎక్కువవుతున్నాయిట.

-విమలారామం

సంయోగశ్చ వియోగశ్చ కాతత్ర పరివేదనా?

(ఒక నది ప్రవహిస్తోంది. నీటిలోంచి అటువైపు నుంచి ఒక కర్ర, ఇటువైపు నుంచి మరొక కర్ర వస్తాయి. రెండు కర్రలూ కలిసి కొంతదూరం మాత్రమే వెళ్తాయి. ఆ తరువాత నీటి ప్రవాహం వలన రెండు కర్రలూ విడిపోయి ఒకటి ఇటు, ఒకటి అటుగా విడిపోయి కదిలిపోతాయి. అలాగే భార్యాభర్తలమనబడే మేము సంసారం అనే నదీప్రవాహంలో చెరో ప్రక్క నుంచీ కలిసి కొంతదూరం ప్రయాణించాము. ఇప్పుడు భర్త అనబడే కర్ర విడిపోయింది. ఈ సహజ పరిణామానికి దుఃఖించడం దేనికి?)

నిర్ఘాంతపోయాడా వృద్ధ బ్రాహ్మణుడు. తను ఊహించలేని సమాధానం వచ్చింది. భార్య కదా తన ఓదార్పు మాటలకు కరిగిపోతుందేమోనని ఆశపడ్డాడు. కానీ ఫలితం లేకపోయింది. 'సరే వీళ్ళు నలుగురూ అంటే చదువుకున్నవారు. ఉన్నత కులం వారు. వీళ్ల పరిచారిక ఉంది కదా! ఆమెకు చదువూ, సంస్కారం అంతగా ఉండకపోవచ్చును. ఏ కష్టాలకూ తట్టుకుని నిలబడే సామర్థ్యం, తెలివీ ఉండవు కదా. ఆమె దగ్గరకు వెళ్లి పలకరిద్దాం' అనుకుని ఆమెను సమీపించాడు. ఆ పరిచారిక పేరు సుమతి.

అప్పటికే ఆ ఇంటికి ఇరుగుపొరుగున ఉన్న కుటుంబాలలోని వ్యక్తులందరూ నిగమశర్మగారింటికి చేరి ఈ దృశ్యాలను చూస్తున్నారు. వృద్ధ బ్రాహ్మణుడు సుమతిని చూసి-

"చూశావా అమ్మీ! నీవు చిన్నప్పటినుంచీ లాలించి నీళ్లు పోసి పెంచి పెద్ద చేశావే, ఆ యువకుడు ఇప్పుడు ఇలా పాముకాటు వలన హఠాత్తుగా చనిపోయేడు. కన్న ప్రేమ కన్నా పెంచిన ప్రేమ గొప్పదంటారు. ఈ కుటుంబంలో నీవు ఎన్నో సంవత్సరాలుగా పనిచేసి వారిని సేవిస్తూ వారితో ఎనలేని అనుబంధాన్ని ఏర్పరచుకున్నావు. ఇప్పుడు వాళ్లకి వచ్చిన ఈ కష్టం చూడలేకపోతున్నావు కదూ! చూడలేక లోలోపలే కుమిలిపోతున్నావు కదమ్మా! ఇది నీకు కూడా తీరని దుఃఖమే కదమ్మా" అని అంటూ ముఖంలోకి చూశాడు.

వృద్ధ బ్రాహ్మణుడు అన్న మాటలన్నీ విన్న ఆ పరిచారిక రెండుచేతులూ జోడించి అతనికి నమస్కరించింది. తరువాత ఆయనను "ఓ విప్రోత్తమా!" అని సంబోధించి ఇలా అన్నది.

మాతులాలచ గోవిందా పితాదేవో ధనుంజయః

అభిమన్యు హతం సమరే కాతత్ర పరివేదనా?

(ఓ విప్రోత్తమా! శ్రీ మన్నారాయణుని అవతారమైన శ్రీకృష్ణుడే తనకు స్వయానా మేనమామ. ఎందరో రాజుల్ని సాక్షాత్ ఆ ఈశ్వరుడినే జయించిన సాటిలేని మహావీరుడు అర్జునుడు స్వయానా తన కన్నతండ్రి. అటువంటి లోకరక్షకులూ, మహావీరులూ ఇద్దరూ ఉండగానే అభిమన్యుడు చిన్న వయసులోనే యుద్ధంలో హతుడయ్యాడు. అటువంటిది ఒక సాధారణుడైన ఈ బ్రాహ్మణ యువకుడు ఏపాటి? దీని గురించి విచారించడం ఎందుకు?)

ఈ సమాధానం వినగానే వృద్ధ బ్రాహ్మణుడికి మరి గత్యంతరం లేకపోయింది. 'తను చేసిన ఈ అగ్నిపరీక్షలో అందరూ నెగ్గారు. అంతేకాదు అందరూ సురక్షితులై బయటకు వచ్చేశారు. తనే ఓడిపోయాడు. ఈ నిశ్చింతల వారిలో చింతను కలిగించడం ఎవరికీ సాధ్యంకాదు. సర్వాంతర్యామి అయిన ఆ విష్ణువు చెప్పిందే సత్యం. నేనే ఓడిపోయాను' అని అనుకున్నాడు.

ఒక్కసారి ఆకాశం వైపు చూశాడు. "నారాయణ! నారాయణ!" అంటూ తన నిజస్వరూపంతో నారదమహర్షిగా వాళ్ల ముందు సాక్షాత్కరించాడు. నిగమశర్మ వైపు చూసి ఇలా అన్నాడు.

"నిగమశర్మగారూ! మీ పెద్దకుమారుడు ఏ పాముకాటు వలనా మరణించలేదు. ఆ జగన్నాటక సూత్రధారి శ్రీ మహా విష్ణువు ప్రేరణతో ఇదంతా నేను ఆడించిన నాటకమే. మా పరీక్షలో మీరందరూ నెగ్గారు. మీ అందరి జీవితాలూ ధన్యం. మాయామోహ ప్రలోభాలతో నిరంతర స్వార్థ చింతనతో సతమతమయ్యే మానవులకు మీ కుటుంబం ఆదర్శం కావాలి" అంటూ తన మహతిని మీటాడు. ఆ వీణానాదం వినబడగానే నేలపైన మృతుడిలా పడుకుని ఉన్న ఆ పెద్ద కుమారుడు అనిలశర్మ నిద్రలోంచి లేచి వచ్చినట్లుగా లేచి నిలబడ్డాడు. అతని చేతిలో అగ్నిహోత్రానికి కావాల్సిన సమిధలున్నాయి.

"తండ్రీ! ఇవిగో" అని తండ్రికి తన చేయి అందించాడు. అదే సమయానికి నిగమశర్మ ఇంటి ప్రక్కనే ఉంటున్న రామకృష్ణ శాస్త్రిగారు భగవద్గీత పారాయణం చేస్తూ చదువుతున్న శ్లోకం శ్రావ్యంగా వినిపిస్తోంది.

అనన్యాశ్చింతయంతోమాం, మేజనాః పర్యుపాసతే

తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్

ఆ శ్లోకం వింటూ నారదమహర్షి ఆ ఆరుగురినీ ఆశీర్వదించి మహతిని మీటుకుంటూ లోకకళ్యాణార్థమై తిరిగి తన సంచారం ప్రారంభించాడు.

ఆ జగన్నాటక సూత్రధారి శ్రీ మహావిష్ణువు ఇదంతా వైకుంఠం నుండి చూస్తూ నవ్వుతూ ఈ భారతదేశవాసుల్ని ఆశీర్వదిస్తున్నాడు.

★

## ఆశావాదులు ఆయుష్మంతులు

ఆశావాదులు తరచూ వ్యాయామం చేస్తూ ఆహార నియమాలు పాటిస్తూ జీవితంలో వచ్చే ఒడిదుడుకుల్ని సమానంగా ఎదుర్కొంటూ జీవిస్తుంటే నిరాశావాదులు ప్రతిదానికీ కృంగిపోతూ తమ కష్టాలకి వేరెవరో కారణమని నిందిస్తూ తమ బ్రతుకు ఎప్పటికీ బాగుపడదని నిరాశపడుతూ తమ జీవితాన్ని దుఃఖమయం చేసుకుంటూ ఉంటారు. 1960లో నార్త్ కెరొలినా యూనివర్శిటీలో చదివిన 6958 స్త్రీ పురుషుల మెడికల్ హిస్టరీని 40 ఏళ్లపాటు సేకరించిన సర్వేమీద న్యూయార్క్‌లోని మేయోక్లినిక్ జర్నల్‌లో ఒక వ్యాసం వచ్చింది. ఏదో తీవ్రమైన జబ్బులపాలయి అర్థాంతరంగా మరణించిన నిరాశావాదులు 42 శాతంమంది ఉంటే, ఆశావాదులు ప్రత్యేకమైన జబ్బులేవీ లేకుండా ఇప్పటికీ ఆరోగ్యంగా ఉన్నారట.

## తిరిగొచ్చిన చేతులు

స్పెయిన్‌కి చెందిన 47 సంవత్సరాల ఆల్బా అనే మహిళకి ఒక కెమిస్ట్రీ లేబ్ ఏక్సిడెంట్‌లో రెండు చేతులూ పోయాయి. ఇటీవల ఒక డోనర్ శరీరం నుంచి విడదీసిన రెండు చేతుల్ని ఐదు గంటలు దూర ప్రయాణం చేయించాక పదిగంటలసేపు పదిమంది డాక్టర్ల చేత జరిగిన ఆపరేషన్‌లో ఆల్బాకి అతికించారు. ఇప్పటివరకూ ప్రపంచంలో ఆరుగులు మగవాళ్లకి మాత్రమే డబుల్ హేండ్ ట్రాన్స్‌ప్లాంట్లు జరిగాయిట. మైక్రోస్కోపిక్ సర్జరీతో మెటల్ ప్లేట్లు, స్క్రూలతో ఆల్బా నరాలని జోడించి ఆమెకు రెండు చేతులూ తిరిగొచ్చేలా చేసారు డాక్టర్లు. ఇలా ఒక మహిళకు డబుల్ హేండ్ ట్రాన్స్‌ప్లాంట్ జరగడం ప్రపంచంలో ఇదే మొదటిసారి.

## డైటింగ్ చేసిన కుక్క

బ్రిటన్‌లో రోయ్‌గుడాల్ అనే అతను తన పెంపుడు కుక్క పోస్గో 38 కిలోల బరువుతో బాగా పెద్దగా ఎదిగిపోయిందని జంతు వైద్యశాలకి తీసుకువెళ్లాడు. ఆ కుక్కచేత డైటింగ్ చేయించి రోజుకు రెండుగంటలపాటు వాకింగ్ చేయించమన్నాడు డాక్టర్. వందరోజుల శిక్షణతో ఆ దాల్మేషియన్ డాగ్ 9 కిలోల బరువు తగ్గి బ్రిటన్‌లో టాప్ స్లిమ్మింగ్ డాగ్‌గా బహుమతిని అందుకుంది.

-తటవర్తి